# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.29-03-2006** బుధవారము ఉదయం: **10.30** గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: **21-03-2006.**

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

**1/955-** ది.02.03.06 గురువారము ఉదయం గం.10.30 ని.లకు మరియు ది.03.03.06 శుక్రవారము ఉదయం గం.11.30 ని.లకు జరిగిన సాధారణ మరియు ది.08-03-2006 బుధవారము మధ్యాహ్నము 2.30 గంటలకు జరిగిన ప్రత్యేక (J.N.N.U.R.M) మరియు 3.30 గంటలకు జరిగిన ప్రత్యేక (బందరు రోడ్డు విస్తరణపై మరియు ఇంటి కుళాయిలకు నీటి ఛార్జీల విషయముపై) సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/956-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/957-** శ్రీ దోనేపూడి శంకర్, **49**వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.**19-10-05**వ తేదీన గల ప్రతిపాదనలో **10** వేలకు పైగా నివశించే **49**వ డివిజన్ రాజ రాజేశ్వరిపేటలో మహిళల సౌకర్యార్థము ప్రసూతి వైద్యశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించియున్నారు. అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.**166**లో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించటమైనది. దానిపై అధికారులు పరిశీలించిన మీదట న్యూ రాజ రాజేశ్వరిపేటలో ఆర్.సి.హెచ్.సెంటర్, పాత రాజ రాజేశ్వరిపేటలో ఒక ఆయుర్వేదిక్ సెంటర్ కలదు. కావున రాజ రాజేశ్వరిపేటలో ప్రసూతి హాస్పిటల్ అవసరము లేదని తెలియజేయటమైనది. **(ఆర్.సి.ఎఫ్.1-14663/2006).**

4/958- శ్రీ దోనేపూడి కాశీనాథ్ గారు, 23వ డివిజను కార్పొరేటరు గారు డ్వాక్వా, సి.యం.ఇవై., కార్మికులకు, పర్మనెంట్ కార్మికులకు నగరపాలక సంస్థలో ఫీల్డు వర్కుల్లో పనిచేస్తున్న కార్మికులకు రెయిన్‌కోట్లు, యు.జి.డి. విభాగములో పనిచేస్తున్న కార్మికులకు మాస్కులు, గ్లౌజులు తదితర రక్షణ పరికరాలు అందజేయాల్సిందిగాను, అందు నిమిత్తము తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించినారు.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.396, తేది.23.11.2005న ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు. అందుపై కౌన్సిల్ వారికి తెలియజేయునది ఏమనగా డ్వాక్వా, సి.యం.ఇవై., పని వారలు గౌరవ మెంబరు గారు ప్రతిపాదించిన విధముగా రెయిన్ కోట్లు, మాస్కులు, గ్లౌజులు తదితర రక్షణ పరికరములు పొందుటకు అర్హత లేదని కౌన్సిల్ వారికి తెలియజేయుచూ వ్రాసిన ప్రియాంబులు చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్2-25790/2005)

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

5/959- సుప్రీంకోర్టు ఆదేశానుసారం నగరంలో చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతుకు వెళ్ళదీసుకొనే వేలాది మంది హాకర్లకు నిర్ణీత ప్రదేశాలలో హాకర్ల జోన్లు - హాకర్ల సంక్షేమ సంఘాలతో పోలీసు శాఖ సహకారంతో ఏర్పాటు చేయడానికి వారి జీవనోపాధికి ఏర్పాట్లు చేయవలసినదిగాను తక్షణ

చర్యలు చేపట్టి 2006 మార్చి 31 లోగా పూర్తి చేయాలి అని కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

అలాగే నగరములో ఆటో రిక్షా స్టాండ్లు, సైకిలు స్టాండ్లు ఆ యా సంఘాలతో సంప్రదించి, పోలీసు శాఖ సహకారంతో అనువైన చోట్ల ఏర్పాటు చేయుటకు 2006 మార్చి 31 లోగా ఈ కర్తవ్యాన్ని పూర్తి చేయవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదన. (కార్పోరేషన్ వారి తీర్మానము నెం.938, తేది: 03-03-2006 నందు వాయిదా వేయడమైనది)

శ్రీమతి పిల్లిలక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

6/960- కోస్తా జిల్లాలకు వాణిజ్య కేంద్రమైన విజయవాడ నగరానికి నిత్యము షుమారు 2 లక్షల మంది పలు వ్యాపార అవసరాల నిమిత్తం, కూలి పనులు నిమిత్తం వస్తుంటారు. అలాగే తోపుడు బండ్లపై అమ్ముకొను చిన్న తరగతి హాకర్స్, ముఠా కూలీలు, మరియు నిత్యము నగరానికి వచ్చి అనేక రకాలైన కూరగాయలు, పాలు, పెరుగు, తినుబండారాలు అమ్ముకునే రైతు కూలీలు, రిక్షా మరియు ఆటో రిక్షా డ్రైవర్లు పెద్ద సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారికి దాహం వేస్తే మంచినీరు త్రాగాలంటే నగరములో గతములో ఉన్నట్లుగా నేడు పబ్లిక్ కుళాయిలు లేకపోవడముతో పేద, మధ్య తరగతి ప్రజలందరూ వాటర్ ప్యాకెట్లు, మినరల్ వాటర్ బాటిల్స్ కొనవలసివస్తుందని అధిక శాతం పేదలు, శ్రామికులు కావడముతో వారు డబ్బు ఖర్చు పెట్టి దాహం తీర్చుకునే స్థితిలో లేరని కాబట్టి నగర ముఖ్య కూడళ్ళలో వాటర్ కూలర్స్ లేదా త్రాగు నీటి సౌకర్యము ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు నగరపాలక సంస్థ వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

7/961- ప్రజా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఇ-సేవా కేంద్రాల పని తీరును మెరుగుపర్చుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మరియు బిల్లుల కమీషన్ విషయములలో పారదర్శకత పాటించుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

8/962- సాహితీ, సాంస్కృతిక రంగాలకు కాణాచి అయిన విజయవాడ నగరములో ఇటీవల కాలములో అంతర్జాతీయముగా ప్రపంచ క్రీడా చిత్ర పటములో చోటు చేసుకొంది. నగరానికి చెందిన కోనేరు హంపి, శ్వేత, చెరుకూరి లెనిన్ లాంటి వారు నగర ఖ్యాతిని ఇనుమడింపచేశారు. అటువంటి వారికి నగరపాలక సంస్థ హార్ధిక, ఆర్థిక సహకారాన్ని అందించి ప్రోత్సహించవలసిన ఆవశ్యత ఉన్నది.

అతి ప్రాచీన క్రీడ అయిన విలువిధ్య (ఆర్చరీ)లో 2005 నవంబరులో జరిగిన 14వ ఆసియా ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో నగరానికి చెందిన చెరుకూరి లెనిన్ గోల్డు మెడల్‌ను సాధించి నగర ప్రతిష్టను ఆసియా ఖండములో చాటి చెప్పటం జరిగినది. అలాగే అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలను సాధించి విలు విధ్య క్రీడలో బహుముఖ ప్రజ్ఞను చాటటం జరిగినది. ఎంతో ఖరీదైన విలు విద్య క్రీడలో మరింతగా రాణించి పతకాలు సాధించటానికి నగరపాలక సంస్థ ఆర్థికతోడ్పాటును అందించవలసిన అవసరమున్నది. అందు వలన చెరుకూరి లెనిన్‌కు 5 లక్షల రూపాయాలు ఆర్థిక సహకారం, ఇండ్ల స్థలము కేటాయించి ప్రోత్సహించవలసినదిగా కోరుచున్నాను.

9/963- నగరపాలక సంస్థ ఈత కొలనులలో సౌకర్యాలను మెరుగుపరచాలని క్లోరినైజేషన్ ప్రక్రియ శాస్త్రీయముగా చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

10/964- భవానీపురం కరకట్ట సౌత్ దర్గా వే-బ్రిడ్జి వెనుక వైపు "పబ్లిక్ టాయ్‌లెట్స్" కట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు, శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు, శ్రీ బి.జగన్నాథం, 25వ వార్డు, శ్రీ షేక్ కరీముల్లా, 33వ వార్డు, శ్రీ ఐ.శైలజ, 34వ వార్డు, శ్రీ పత్తి నాగేశ్వరరావు, 28వ వార్డు, శ్రీమతి మల్లీక బేగం, 40వ వార్డు మరియు శ్రీ ఎన్.నాగేశ్వరరావు, 39 వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన

11/965- విజయవాడ నగరములో ఉన్న పాత బస్తీలో గాని మరియు భవానీపురం (గట్టు వెనుక) ఏరియాలో గాని మల్టీపర్పస్ ఇండోరు స్టేడియం అవసరం ఉన్నది. టూ టౌన్ ఏరియాలలో బందరు రోడ్డులో, పటమటలో, సింగ్‌నగర్‌లో ఇండోరు స్టేడియం మరియు అవుట్‌డోరు స్టేడియములు కూడా కలవు. కాని వన్ టౌన్ ప్రాంతములో ఇండోరు గాని, అవుట్‌డోరు గాని స్టేడియములు లేవు. కావున వన్ టౌన్‌లో గాని, భవానీపురం, విద్యాధరపురములలో గాని మన నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలలో గాని, హౌసింగ్ బోర్డు వారు ఆట స్థలాలకు కేటాయించిన స్థలములో వీలైనంత త్వరగా మల్టీపర్పస్ ఇండోరు స్టేడియం నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

12/966- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్సు నందు జీవిత సభ్యత్వం పొందిన వారి సభ్యత్వం రద్దు పరచుచూ కౌన్సిల్ తీర్మానం నెం.67 (2005 సంవత్సరం) ను రద్దుపర్చవలసినదిగాను, నగరములో యువతీ యువకులకు క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు అవసరమైన జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ నందు ఇతర క్రీడా ప్రాంగణాలలో పాత పద్ధతి ప్రకారం జీవిత సభ్యత్వమును కొనసాగించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

13/967- కార్పోరేషన్ పరిధిలో 12 ఆయుర్వేద హాస్పిటల్స్ నడుస్తున్నవి. వీటి నిర్వహణ ఖర్చు సంవత్సరమునకు రూ.45,00,000/- ఆయుర్వేద మందులు సంవత్సరమునకు రూ.3,50,000/-లు ఒక పేషెంటుకు ఎంత (Quantity) ఏ ఏ మందులు ఇస్తున్నారో రికార్డులు వ్రాయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

14/968- కార్పోరేషన్ వారు పేద వారికి, అగ్ని ప్రమాదములో ఇండ్లు కూలిపోయిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించుచున్నారు. కాని ఇండ్ల స్థలాల కేటాయింపులలో అవినీతి జరగకుండా స్థలాలు కేటాయించిన ప్రతి కుటుంబాన్ని ఐరిష్ కెమెరాలతో ఫోటోలు తీయించి కంప్యూటర్‌లో ఫీడ్ చేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మల్లిక బేగం, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

15/969- 40వ డివిజన్ నందలి కాళేశ్వరరావు మార్కెట్ కొత్తగా భవనము నిర్మించిన తరువాత షాపులు 2002 నవంబర్ 19న ఎలాట్‌మెంటు చేసి, ఫ్లాట్ ఫారాలు 2003వ సంవత్సరం డిసెంబర్ 7న ఎలాట్‌మెంట్ చేసియున్నారు. వ్యాపారస్థులకు కాంప్లెక్సు నందలి సౌకర్యాలు కల్పించటానికి గతములో వారితో చర్చల సంప్రదింపులు జరిగిన అనంతరం, వ్యాపారస్థులందరూ 2003వ సంవత్సరం డిసెంబర్ 7న వ్యాపారమును మొదలు పెట్టడం జరిగినది.

కావున వారి షాపుల యొక్క లీజు రెన్యువల్ పిరియడ్‌ను 2005వ సంవత్సరం డిసెంబర్ 7 నుండి కాకుండా 2006వ సంవత్సరం డిసెంబర్ 7 గా నిర్ణయించి రెన్యువల్ చేసి అద్దెను పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

16/970- అజిత్‌సింగ్ నగర్‌లో చాలా మంది పేద కుటుంబముల వారు నివశిస్తున్నారు. స్త్రీలకు ఆరోగ్య విషయములో ఉచిత వైద్యం అందుబాటులో లేని పరిస్థితి. కనుక గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపము ముందు ఉన్న ఆయుర్వేద హాస్పిటల్ ప్రక్కన ప్రసూతి కేంద్రం ఏర్పాటు చేయగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

17/971- 53, 54, 55, 56, 57, 58, 59 డివిజన్లలో సుమారు 1,00,000కు పైగా జనాభా నివసించుచున్నారు. వారి అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతములో కర్మ కాండలు నిర్వహించుకొనుటకు కర్మల షెడ్డు లేనందు వలన అందరికీ అనువుగా ఎక్సెల్ ప్లాంట్‌కు వెళ్ళు రోడ్డు, డిస్నీలాండ్‌కు వెళ్ళు రోడ్డు జంక్షన్‌లో కార్పోరేషన్‌కు సంబంధించిన స్థలము ఉన్నది. దీనిని కేటాయించి అందరికి అనువుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ యస్.పి. గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:–

**18/972–** **18**వ డివిజన్‌లోని లబ్బీపేట, పశువుల హాస్పిటల్ నాలుగు రోడ్ల కూడలి నందు గల **17**వ డివిజన్‌లో ఉత్తరం వైపు **18**వ డివిజన్‌ను, దక్షిణం వైపు **17**వ డివిజన్‌ను అండర్ గ్రౌండ్ సబ్–వే నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**18, 17** డివిజన్‌లను కలిపినటువంటి పశువుల హాస్పిటల్ సెంటర్లో అండర్ గ్రౌండ్ సబ్–వే ఏర్పాటు చేయటం వలన ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు పాదచారులకు అనువుగా వుండటం వలన సబ్–వే ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**19/973–** **18**వ డివిజన్ మొగల్‌రాజపురం డొంక రోడ్డు బొండా నాగమల్లేశ్వర రావు వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్ **30** సంవత్సరాల క్రితం చిన్న పైపులు వేయటం వలన ఆ పైపులు పూర్తిగా పాడైయినాయి. కావున జమ్మిచెట్టు సెంటర్ నుండి యం.జి. రోడ్డు నందలి కొత్త లైనుకు కలుపుతూ చెన్నుపాటి పెట్రోల్ బంకు వరకు **21** అంగుళాల కంటే ఎక్కువ వ్యాసం కల్గిన మెయిన్ డ్రైయిన్ పైపులు వేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ వీధిలో ప్రవహించు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగునీరు మొగల్‌రాజపురంలోని **7**వ డివిజన్ బందుల దొడ్డి, ఎన్నో అపార్టుమెంటులకు సంబంధించిన డ్రైనేజీ నీరు, అలాగే **13** మరియు **18**వ డివిజన్ లకు సంబంధించిన అపార్టుమెంట్‌లకు కూడా ఈ వీధి నుండి ప్రవహించడం వలన తరచూ బ్లాక్‌అయి ప్రజలకు ఇబ్బంది కల్గుతున్నందువలన, తక్షణమే మెయిన్ డ్రైయిన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:–

**20/974–** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించే అన్ని రకాల బహుళ అంతస్థుల నిర్మాణాలకు అనుమతినిచ్చే అధికారం యధా ప్రకారం కార్పోరేషన్ వద్ద కొనసాగే విధంగా చూడాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**21/975–** ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని నగరంలోని అన్ని ముఖ్యమైన కూడళ్ళలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ''మంచినీటి చలివేంద్రాలను'' ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన –

22/976 – అజిత్‌సింగ్ నగర్ ఫ్లై–ఓవర్ వద్ద నుండి ఎన్.యస్.సి. బోస్ నగర్ వరకు ఉన్న సెంట్రల్ డివైడర్‌పైన గ్రీనరీని ఇప్పటికి 3 సార్లు ఏర్పాటు చేయడం జరిగినది. కాని పచ్చదనం లేకపోగా ప్రజాధనం వృధా అవుచున్నది. కారణం డివైడర్ ఎత్తు లేకపోవుట వలన పాదాచారులు రోడ్డు దాటుటకు డివైడర్‌పై నడవడం వలన మొక్కలు బ్రతకడం లేదు. నాటిన మొక్కలకి ట్రీ–గార్డ్స్ కూడా అక్కడక్కడ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగినది. కనుక ప్రజాధనం వృధా కాకుండా డివైడర్ ఎత్తు పెంచడం గాని లేదా డివైడర్ ఇరు వైపుల ఐరన్ గ్రిల్స్‌తో రక్షణ ఏర్పాటుచేసి గ్రీనరీని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చిలకా సలోమి, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

23/977 – వీరయ్య వీధి అడ్డ సందులో కాలువ చిన్నదిగా ఉండుట వలన మురుగు నీరు బయటకు వచ్చి రోడ్డుపై ప్రవహించుచున్నది. దీని వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కాలువ ఇరు వైపుల పాడైపోవుచున్నది. కాలువను పెద్దది చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

24/978 – జగ్గపిళ్ళ రామారావు వీధి మరియు శ్రీరాముల వీధి మధ్యలో వాగు వున్నది. కొండ పై భాగము నుంచి 6–3–1/8 క్రింద భాగము వాగులో కాలువ నిర్మించవలెను. వర్షా కాలములో వర్షపు నీరు వాగు ద్వారా వచ్చి వారి ఇంటి యొక్క గోడలు మరియు ఫెన్సింగ్‌లు దెబ్బతింటున్నాయి. కావున ఆ వాగులో మధ్య కాలువను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

25/979 – 6–3–8/1 గంధం లక్ష్మి ఇంటి దగ్గర నుంచి 6–4–1/8 ముత్రపు కోటయ్య ఇంటి వరకు ఫెన్సింగ్ మరియు అడ్డ రోడ్డు వేయవలెను. ఇక్కడ 20 కుటుంబాల ప్రజలు నివసించుచున్నారు. వీరికి ఇబ్బందికరముగా ఉంటున్నది కావున వెంటనే ఈ రోడ్డును మరియు ఫెన్సింగ్‌ను వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

26/980 – ముత్రపు కోటయ్య ఇంటి దగ్గర నుంచి 6–13/4–13ఎ నుండి 30 మీటర్లు మెట్లు కొండ పై భాగమునకు వేయవలెను. ఇచ్చట ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. ఈ ప్రాంతములో మెట్లు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

27/981 – విజయవాడ భవానీపురం వద్ద క్రైస్తవ స్మశాన వాటికలో చనిపోయిన వారిని ఖననం చేయటానికి అవకాశం లేనందున క్రైస్తవ నిబంధనలకు విరుద్ధంగా ఖననం చేసిన వాటిలోనే మరలా ఖననంచేస్తూ అపార్టుమెంట్ నిర్మాణంవలె ఖననం చేస్తున్నందువల్ల చనిపోయిన వారిని ఖననం చేసే అవకాశం లేనందున క్రైస్తవులకు కార్పొరేషన్ వారు స్థలాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

28/982 – విజయవాడ నగర ప్రజలకు మంచినీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంతములో రెండు కిలోమీటర్లు దూరం వరకు నీటి కాలుష్యం కాకుండా కలుషిత నీరు బుడమేరులోకి వెళ్ళే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

29/983 – అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ (ఎ.యం.సి)లో ప్రధాన గేట్లను గత రెండు నెలలుగా మూసివేయుటం వల్ల అక్కడ ఉన్న ప్రభుత్వ సంస్థల వారు, ప్రైవేట్ వ్యాపారస్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువలన తక్షణమే మూసిన గేట్లను తెరిపించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

30/984- 52వ డివిజన్ సుబ్బరాజు నగర్ నుండి రైల్వే బ్రిడ్జి వరకు రోడ్డుకు కుడి వైపున రిటైనింగ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

31/985- 52వ డివిజన్ నందమూరి నగర్ నందు రోడ్లు, డ్రైయిన్లు లేక ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. వారికి వెంటనే రోడ్లు, డ్రైయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/986- 52వ డివిజన్ సుబ్బరాజు నగర్ నుండి అరుణోదయ నగర్ మెయిన్ రోడ్డు ప్రక్కన వున్న పూరి పాకలు అక్కడ నుండి తొలగించి డివిజన్‌లో వాంబే పథకంలో కట్టే ఇళ్ళు వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

33/987- 14వ వార్డులోని బాలాజీ నగర్ సి.పి. బ్రౌన్స్ స్కూలు ప్రక్కన ఉన్నటువంటి స్థలములో మహిళా వికాస కేంద్రములకై భవన నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

34/988- రామలింగేశ్వర నగర్ యర్రపోతువారి వీధిలో ఉన్నటువంటి కార్పొరేషన్ వారి స్థలములో వరదలు వచ్చినప్పుడు కృష్ణానది దిగువ ప్రాంతం వరద ముంపుకు గురియగుచున్న కారణంగా వరదలు వచ్చినప్పుడు పరిసర ప్రజలు తలదాచుకొనేందుకు వరద బాధితుల షెల్టరును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/989- రామలింగేశ్వర నగర్ ముఖ ద్వారములో ఉన్నటువంటి వి.యం. రంగా పార్కు ఎదురు స్థలములో డ్వాక్రా మహిళా సౌకర్యార్థం డ్వాక్రా బజారు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

36/990- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము ననుసరించి డివిజన్‌కొక కుట్టు కేంద్రము ఏర్పాటు చేయాలని, ఆపివేసిన వాటిని తిరిగి పునరుద్ధరించి మహిళా దినోత్సవ సందర్భముగా మహిళల ఆర్థిక స్వావలంభనకు ఇతోధిక కృషి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

37/991- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా మహిళలకు గతంలోNIFT (NATIONAL INSTITUTE OF FASHION TECHNOLOGY) లో శిక్షణ పొందిన మహిళలను టీచర్లుగా నియమించి వారి ఆర్థిక స్వావలంభనకు కృషి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

38/992- నగరపాలక సంస్థ మార్కెట్టు కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపుల కేటాయింపులలో యస్.సి. మరియు యస్.టి., (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల) రిజర్వేషన్ల ప్రక్రియ శాస్త్రీయంగా నిబంధనలకనుగుణముగా అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

39/993- ఎన్.ఎస్.సి. బోస్ నగర్ కరకట్ట పొడవునా కరంటు స్తంభాలు + లైట్లు మరియు కండక్టరు ఏర్పాటు చేయవలసినదిగా మరియు ప్రజాశక్తి నగర్ ఎర్రకట్ట ప్రాంతంలో ఈ దిగువ పేర్కొన్న డోర్ నెంబర్ల వద్ద ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

| | |
|---|---|
| డోర్ నెం.77-112-1 | - ప్రజాశక్తి నగర్ ఎర్ర కట్ట ప్రాంతం |
| డోర్ నెం.77-112-2 | - ప్రజాశక్తి నగర్ ఎర్ర కట్ట ప్రాంతం |
| సాయిబాబా గుడి ప్రక్క గల పార్కులో | - ఎన్.ఎస్.సి. బోస్ నగర్. |

40/994-కొన్ని కార్పొరేషన్ పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు నెలకు రూ.500/-ల వేతనంతో పనిచేస్తున్నారు. కావున వీరి వేతనాన్ని రూ.1250/-లకు పెంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

41/995- 58వ డివిజన్‌లో కొన్ని ప్రాంతాలలో రోడ్లు, సైడ్ డ్రెయిన్లు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది ప్రాంతాలలో రోడ్లు, సైడ్ డ్రెయిన్లు నిర్మించవలసి ఉన్నది :

1. వడ్డెర కాలనీ నాల్గు వైపుల రోడ్లు సైడు డ్రెయిన్లు నిర్మించవలెను.
2. డోర్ నెం.77-145వ బ్లాక్ సుందరయ్య నగర్ 5వ క్రాస్ రోడ్డులో తారు రోడ్డు వేయవలెను.
3. సుందరయ్య నగర్ రామాలయం నుండి కంట్రిక వరకు తారు రోడ్డు వేయవలెను.
4. సుందరయ్య నగర్ డోర్ నెం.77-132/13 వద్ద సిమెంటు రోడ్డు వేయవలెను.
దానికి ఎదురు రోడ్డు తారు రోడ్డు వేయవలెను.

పైన తెల్పిన రోడ్లు, సైడ్ డ్రెయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

42/996- 58వ డివిజన్ సుందరయ్య నగర్ రామాలయం ఎదురుగా వున్న నగరపాలక సంస్థ ఖాళీ స్థలం ప్రహరీ గోడ నిర్మించి పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/997- రాధా నగర్ డోర్ నెం.77-75-4నకు ఎదురుగా వున్న నగరపాలక సంస్థ ఖాళీ స్థలంలో పార్కును అభివృద్ధిచేసి, ఆట పరికరములు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన -

44/998- నగరపాలక సంస్థ పరిధిలోని పునరావాస ప్రాంతాలలోని ప్రజల అవసరాల నిమిత్తం వివిధ బ్యాంకుల నుండి ఋణ సౌకర్యం పొంద గోరే వారందరికీ 'నో-అబ్జెక్షన్ సర్టిఫికెట్స్' ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు -

45/999- పెరుగుతున్న విజయవాడ నగర జనాభా విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని, మెరుగైన సేవలను ప్రజలకు అందించుటకుగాను నగరంలో 3 చోట్ల అర్బన్ మండల రెవిన్యూ కార్యాలయములను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

46/1000-నగరములో నివాస స్థలాల నడుమ, దేవాలయాలకు, విద్యాలయాలకు అతి సమీపములో మహిళలకు అభ్యంతరకరమైన ప్రదేశములలో నిర్వహించబడుచున్న బార్ అండ్ రెస్టారెంట్లను పరిశీలన జరిపి తగు చర్యలను తీసుకొనేందుకు మేయరు గారు కన్వీనరుగా అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**47/1001-** 19వ డివిజన్ శాతవాహన కాలేజీ వెనుక వైపు రోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు భూగర్భ డ్రైనేజి కనెక్షన్ పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**48/1002-** 19వ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు కొరకు త్రవ్విన గోతుల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే గోతులు పూడ్చుటకు ప్యాచ్ వర్కు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-10.
,, నోటీసు బోర్డునకు.

తీసివేసినవి :
ముప్పాల కోటయ్య వీధి చివర కొండ పై భాగమున ప్రజలు నివసించుచున్నారు. వారికి మెట్లు లేని కారణముగా వృద్ధులు, స్త్రీలు ఇబ్బంది పడుచున్నారు. కావున మెట్లు నిర్మించవలెను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన
యన్.యస్.సి.బోస్ నగర్‌లోని సాయిబాబా గుడి ప్రక్క గల పార్కులో బెంచీలు ఆటల పరికరాలు ఏర్పాటు చేసి పార్కుకు గల గేటును రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన
నగరపాలక సంస్థ పరిధిలోని పునరావాస ప్రాంతాలలోని ప్రజల అవసరాల నిమిత్తం వివిధ బ్యాంకుల నుండి ఋణ సౌకర్యం పొందగోరే వారందరికి "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్" ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన
అజిత్‌సింగ్ నగర్ యం.బి.పి.స్టేడియములో వున్న ఇండోరు స్టేడియం ప్రస్తుతము టేబుల్ టెన్నిస్‌కు ఒక కోర్టుగానే ఉపయోగపడుచున్నది. ఎక్కువ మంది ఒకేసారి ఆడుకొనుటకు అవకాశం లేదు. టోర్నమెంట్సు జరుపుటకు కూడా అవకాశము లేదు. కనుక ప్రస్తుతము ఉన్న ఇండోరు స్టేడియమును ఉత్తరము వైపు 12 అడుగులు పెంచినచో మొత్తం కలిపి 3 కోర్టులుగా ఉపయోగించవచ్చును. అలా పెంచినచో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్సు కూడా జరుపుకొనవచ్చును. ఎక్కువ ఆదాయం కూడా వస్తుంది. మెయింటెనెన్స్ పెరుగదు. ఆదాయం పెరుగుతుంది. కనుక ఇండోరు స్టేడియము ఉత్తరము వైపు 12 అడుగులు పెంచవలయునని ప్రతిపాదన.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు
భవానీపురం కరకట్ట సౌత్ నందు ఈ క్రింది ఏరియాల్లో క్రొత్త స్థంభములు మరియు లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75-14-53/2 - జి.పైడయ్య గారి ఇంటి వద్ద,
75-14-42/1 - షేక్ మహబూబ్ గారి ఇంటి వద్ద,
75-14-55 - యన్.సాంబశివరావు గారి ఇంటి వద్ద,
75-14-32/2 - షేక్ బాజి గారి ఇంటి వద్ద,
75-14-33/B - మహమ్మద్ గౌస్ గారి ఇంటి వద్ద,
75-14-43 - అహ్మాదున్నీసా బేగం గారి ఇంటి వద్ద.

పున్నమి హోటల్ గోడ వైపు నుండి సైన్స్ సెంటర్ వరకు కరకట్ట సౌత్ ప్రజలకు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్న "డ్రైన్" పనులు ఎస్టిమేట్ వేయటము జరిగినది. కావున త్వరితముగా పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన
విజయవాడ నగరములో చిన్న చిన్న తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారికి, హాకర్లకు సంబంధించి ఇటీవల సుప్రీం కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు, నియమ నిబంధనలు ప్రకారం వారి వ్యాపారం నగరములో జరుపుకొను విధముగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన: –

46/1000 – నగరములో నివాస స్థలాల నడుమ, దేవాలయాలకు, విద్యాలయాలకు అతి సమీపములో మహిళలకు అభ్యంతరకరమైన ప్రదేశములలో నిర్వహించబడుచున్న బార్ అండ్ రెస్టారెంట్లను పరిశీలన జరిపి తగు చర్యలను తీసుకొనేందుకు మేయరు గారు కన్వీనరుగా అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

తీర్మానము : – గౌరవ సభ్యులు తమ తమ ప్రాంతములలో అభ్యంతరకరమైన ప్రదేశాలలో బార్ మరియు రెస్టారెంట్ ఉన్న యెడల వ్రాత పూర్వకముగా కమీషనర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా తీర్మానించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ 'కౌన్సిల్' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.966 | తేది: 29-03-2006

అంశము :-

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్సు నందు జీవిత సభ్యత్వం పొందిన వారి సభ్యత్వం రద్దు పరచుచూ కౌన్సిల్ తీర్మానం నెం.67 (2005 సంవత్సరం) ను రద్దుపర్చవలసినదిగాను, నగరములో యువతీ యువకులకు క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు అవసరమైన జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ నందు ఇతర క్రీడా ప్రాంగణాలలో పాత పద్దతి ప్రకారం జీవిత సభ్యత్వమును కొనసాగించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

తీర్మానము : – జీవిత సభ్యత్వ విధానమును కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

సం./ – తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

<u>తేది: **29-03-2006.**</u>

<u>శ్రీ మీసాల రాజేశ్వర రావు, **48**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

**27/981**-విజయవాడ భవానీపురం వద్ద క్రైస్తవ స్మశాన వాటికలో చనిపోయిన వారిని ఖననం చేయటానికి అవకాశం లేనందున క్రైస్తవ నిబంధనలకు విరుద్దంగా ఖననం చేసిన వాటిలోనే మరలా ఖననంచేస్తూ అపార్టుమెంట్ నిర్మాణంవలె ఖననం చేస్తున్నందువల్ల చనిపోయిన వారిని ఖననం చేసే అవకాశం లేనందున క్రైస్తవులకు కార్పొరేషన్ వారు స్థలాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**27/981**- ఆమోదించుచూ, ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ యస్.పి. గ్రిటన్, 18వ వార్డు; శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు; శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మరియు శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

49/1003- స్వాతంత్ర్య సమరయోధుడు కళాబంధు పద్మశ్రీ హాస్య బ్రహ్మ 1000 చిత్రాలలో నటించి తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసి దివంగతులైన అల్లు రామలింగయ్య గారి కాంశ్య విగ్రహాన్ని కళలకు నిలయమైన విజయవాడ నగరపాలక సంస్థ తుమ్మలపల్లి వారి కళా క్షేత్రంలో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. దీనికి అయ్యే వ్యయం అల్లు రామలింగయ్య అభిమాన సంఘం భరించగలదు.

శ్రీ అబ్దుల్ ఖాథర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

50/1004- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఒకే ఒక ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఒన్ టౌన్‌లోని ఇస్లాంపేటలో ఉన్నది. భవానీపురం, దర్గా, పోతానగర్, గొల్లపూడి, కొండపల్లి, కవులూరు, ఇబ్రహీంపట్నం మరియు చుట్టుప్రక్క ప్రాంతాలైన విద్యాధరపురం, కుమ్మరిపాలెం, ఊర్మిళానగర్, హెచ్.బి. కాలనీ, కామకోటి నగర్, తదితర ప్రాంతాలలో 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వన్‌టౌన్‌లోని ఉర్దూ పాఠశాల చాలా దూరంగా ఉన్నందున పైన పేర్కొన్న ప్రాంతాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు కనీసం 10వ తరగతి వరకు కూడ చదువుకొనుటకు అవకాశము లేనందున తమ చదువును 5వ తరగతితోనే ఆపివేయుచున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా యస్.యం.ఏ., ఖుద్దూస్ నగరపాలక సంస్థ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల (భవానీపురం)ను అప్-గ్రేడ్ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

51/1005- 45వ డివిజన్ మధురానగర్‌లోని నేతాజీ రోడ్డులోని 7 అడ్డ రోడ్డులు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. నేటికి మురుగు నీటి పారుదలకు డ్రైన్స్ లేవు. చిన్నపాటి వర్షం వస్తే ఇటు మరుగునీరు, వర్షపు నీరు ఇళ్ళ ముందు రోడ్ల మీద నిలిచిపోయి జనజీవనం స్థంభించి పోతుంది. వీధి దీపాలు లేవు. రోడ్ల మీద నిలిచి పోయిన మురుగు నీరు, వర్షపు నీరు వలన దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు వస్తున్నవి. చుట్టు ప్రక్కల ఖాళీ స్థలాలలో గుబురుగా పెరిగిన తుమ్మ మరియు పిచ్చి మొక్కలను స్థల యజమానులు కొట్టించకపోవడముతో పాములు కూడ తిరుగుతున్నాయి. అవి రోడ్ల మీదకు, ఇళ్ళలోకి వచ్చుట వలన పిల్లలు, వృద్ధులు భయాందోలనతో నివశిస్తున్నారు. అందువలన యుద్ధ ప్రాతిపదికిన నేతాజీ రోడ్డులోని 7 అడ్డ రోడ్డులలో కనీసం సైడ్ డ్రైయిన్స్ నిర్మాణానికి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/1006- 45వ డివిజన్ మధురానగర్‌లో రైల్వే సొసైటీ కాలనీ 2వ రోడ్డులో గద్దె జగన్‌మోహనరావు మున్సిపల్ పార్కు కలదు. ఆ పార్కులో ఆడటానికి ఎవ్వరురాక సంఘ వ్యతిరేక శక్తులకు, ఆకతాయిలకు నిలయముగా ఉన్నది. షుమారు 1100 గజాల విస్తీర్ణము గల ఆ పార్కులో 400 గజాల స్థలము ఈ క్రింది తెలిపిన ఆరోగ్యం మరియు విజ్ఞానం అందించు జిమ్‌కు మరియు గ్రంధాలయానికి ఇచ్చి మిగిలిన 700 గజాలతో పార్కును అభివృద్ధి చెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

1. 45వ డివిజన్‌లో ప్రతిరోజు 100 మందికి పైగా ఉత్సాహవంతులైన యువకులకు స్థానిక యువకుడు ఉత్సాహవంతుడైన జగ్రొతి నరశింహరావు గారు ఒక ప్రైవేటు స్థలములో జిమ్

నేర్పుతున్నాడు. కార్పోరేషన్‌కు చెందిన స్థలములో షెడ్ నిర్మించినట్లయితే జిమ్‌కు సంబంధించిన పరికరములు ఇస్తామని తెలిపినారు. కావున మా డివిజన్‌లోని యువకులు జిమ్ నేర్చుకొని ఆరోగ్యవంతులవుతారని కావున పైన తెల్పిన నిరుపయోగముగా ఉన్న పార్క్ స్థలములో 200 గజాలు స్థలమిచ్చి షెడ్‌ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

2. 45వ డివిజన్ మధురానగర్‌లో చదువుకున్న పేద, మధ్య తరగతి నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, ఉద్యోగులు ముఖ్యముగా పోటీ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని, కావునా పైన తెలిపిన నిరుపయోగముగా ఉన్న పార్కు స్థలములో ప్రజలందరికీ ఉచిత విజ్ఞానాన్ని అందించే గ్రంధాలయము నిర్మించుటకు 200 గజాల స్థలమును జిల్లా గ్రంధాలయ సంస్థకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

53/1007- 45వ డివిజన్ మధురానగర్‌లో ఖాళీ ఇండ్ల స్థలములు ఎక్కువుగా ఉండుట వలన వాటిలో ఇంగ్లీషు-తుమ్మ, పిచ్చి మొక్కలు పొదలుగా పెరిగి విష సర్పాలు, కీటకములు మరియు దోమలు వృద్ధి చెంది ప్రజలు ఆరోగ్యం పాడగుచున్నది. పాములు ఇళ్ళలోనికి వచ్చి భ్రయభ్రాంతులను చేయుచున్నవి. పొదలు నరికి మెరక చెయ్యమని ఖాళీ ఇండ్ల స్థలాలో కార్పొరేషన్ వారు బోర్డులు పెట్టినను ఎవ్వరును పట్టించుకోవడం లేదు. కావున ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాజా సరోజ,19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

54/1008- 19వ డివిజన్ కర్నాటి రామమ్మోహనరావు నగరపాలక సంస్థ హైస్కూలు, ప్రాథమిక పాఠశాల నందు మంచినీటి సౌకర్యం లేక బోరింగ్ వాటర్ త్రాగుచూ తరచూ అనారోగ్యంనకు గురి అవుచున్నారు. కావున వెంటనే స్కూలు నందు 2 వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి మంచినీరు సప్లయి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

55/1009- మహిళలకు స్వయం ఉపాధి అవకాశం కల్పించేందుకు అవసరమైన కుట్టు శిక్షణా కేంద్రమును 16వ డివిజన్‌లో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

56/1010- దేశములో వివిధ రాష్ట్రాల్లో ఉన్న నగరాలలో మునిసిపల్ కార్పొరేషన్ల అభివృద్ధి గురించి తెలుసుకునేందుకు, అభివృద్ధి పట్ల అవగాహన కలుగచేసేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్లకు వైజ్ఞానిక యాత్ర (స్టడీటూర్‌ను) ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

57/1011- స్పందన, షేర్ మైక్రోఫిన్ అను లఘు రుణ సంస్థలు పేద మహిళలకు, స్వయం సహాయక బృందాలకు ఇచ్చే రుణాలమీద 12.5% స్థిర వడ్డీ నుంచి 19 శాతం తరుగు వడ్డీ దాకా వసూలు చేస్తున్నాయి. అయితే ఈ వడ్డీ రేట్లు అంకెల లోకజ్ఞానం లేని మహిళలకు తప్పుదారి పట్టిస్తున్నాయి. 15% వడ్డీని కాగితం మీద లెక్కగడితే 35% వరకు లెక్క తేలుతుంది. ఇక ఎవరైన సకాలంలో కిస్తులు చెల్లించకపోతే ఈ సంస్థలు భారీ మొత్తములో జరిమానా క్రింద వసూలు చేస్తున్నాయి. ఆ విధముగా అవి 40% నుండి 48% వరకు రాబడి అర్జిస్తున్నాయి.

వారు వసూళ్ళకు కండబలం కూడ ప్రయోగిస్తున్నారు. రుణాలను మించిన ఆస్తులను తనఖా పెట్టుకుంటున్నారు. ఈ సంస్థల నుండి రుణాలు తీసుకున్నవారు వేధింపులు భరించలేక వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడే ప్రమాదం ఉన్నది.

డ్వాక్రా పథకం క్రింద ఏర్పడిన స్వయం సహాయక బృందాలను ఈ కంపెనీలు క్రమంగా ధ్వంసం చేస్తున్నాయి. కనుక రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కార్యచరణకు దిగి ఈ కంపెనీల ఆట కట్టించాలని కోరతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మరియు
శ్రీమతి మల్లికా బేగం, 40వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన

58/1012- మన విజయవాడ నగరములో పాత బస్తీ ప్రాంతములో క్రొత్తపేట ఏరియాలో చాలా సంవత్సరముల క్రితం నిర్మింపబడిన గృహములు, సందులు ఇరుకుగా ఉండి అభివృద్ధికి నోచుకోక అలానే వెనుకబడి ఉన్నవి. ఈ ఏరియా కమర్షియల్ ఏరియాగా కూడా మార్పు చెందే అవకాశం లేదు. ఇరుకు సందులు, కొంత ప్రాంతం మురికివాడలు, వర్షం వస్తే పూర్తిగా మునిగిపోయే ప్రాంతాలు, కొన్నిచోట్ల డ్రైన్‌లు కూడా సరిగ్గా లేని ప్రాంతములు అగుట వలన ఈ ప్రాంతము ఎప్పటి నుండో వెనుకబడి ఉన్నది.

ప్రస్తుతము ఈ ఏరియా అనగా గతిపతిరావు రోడ్డు, కె.టి.రోడ్డు, గులాం మెహిద్దీన్ వీధి, బి.ఆర్.పి.రోడ్ల మధ్య గల ప్రదేశములలో ఉన్న ఇంటి పన్నును ఈ మధ్య కాలములో కొన్నిచోట్ల 100 శాతం కొన్ని చోట్ల 200 శాతం పెంచి డిమాండు నోటీసులు అందచేయుచున్నారు. ఈ ప్రాంతపు ప్రజలు పేద, మధ్య తరగతి వారు అగుటవలన, ఈ ప్రాంతము వెనుకబడి ఉన్నందున ఈ ఏరియాలో పాత పద్ధతిన పాత పన్నులనే వసూలుచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

59/1013- 45వ డివిజన్ మధురానగర్‌లో ప్రజలందరూ క్లోజ్డ్‌గా ఉన్న "డంపర్ ప్లేసర్స్" అడుగుతున్నారు. వాతావరణ కాలుష్యం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గతంలో డివిజన్‌లో ఉన్న సిమెంటు కుండీలు తీసివేసి వాటి స్థానములో "డంపర్ ప్లేసర్స్" పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

60/1014- విజయవాడ నగరములో ఉన్న మరియు ప్రతి నగర పట్టణ, గ్రామాలలో ప్రైయివేటు మరియు ప్రభుత్వ హాస్పిటల్ సమయాలు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 9 గంటలు సమయాలుగా ఉన్నవి. మన కార్పోరేషన్ వారు నిర్వహించే హాస్పటల్ సమయాలు ప్రజలకు ఏ మాత్రం సేవలందించే విధంగా లేవు. ప్రభుత్వ మరియు కార్పోరేషన్ హాస్పిటల్‌కు వచ్చే ప్రజలలో ఎక్కువ శాతం పేద మరియు మధ్య తరగతి వారే, వారు పనిచేయనిదే కుటుంబం గడవని వారు ఉదయం 8 గంటలకు ఇంటి నుండి పనికి వెళ్ళినట్లయితే సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకుంటారు. కనుక ఈ సమయాలను గుర్తెరిగి ప్రజలకు అందుబాటులో ఉండే సమయాలలో హాస్పటల్ సమయాలు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

61/1015- విజయవాడ వన్‌టౌన్ ప్రాంతములో సుమారు గత 50 సంవత్సరములుగా బూరాడవారి వీధి, అల్లాడి వారి వీధి, గణపతిరావు రోడ్డులలో ఉన్న చిరు వ్యాపారులు (కూరగాయల వ్యాపారం, పాత బట్టల వ్యాపారం, మేదర మొదలగు వారు) పాత హనుమంతరాయ మార్కెట్‌కు అనుసంధానముగా ఉండేవి.

తరువాత జరిగిన హనుమంతరాయ మార్కెట్‌లో ఈ వ్యాపారులకు అనువుగా ఉండేలా షాపులు నిర్మించలేదు. వారికి అక్కడ వ్యాపారం చేసుకునే అవకాశము లేదు. ప్రస్తుతము ఈ చిరు పేద వ్యాపారులు అనేక రకములైన ఇబ్బందులు పడుతూ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తమ వ్యాపారాలు సాగిస్తున్నారు. కావున వారికి మానవతా ధృక్పధముతో హనుమంతరాయ మార్కెట్ నందు ఉన్న, ప్రక్కన ఉన్న ఖాళీ స్థలములో ఈ పేద వ్యాపారస్తులకు షాపులు కేటాయించి బూరాడవారి వీధి మొదలగు వీధులలో ఉన్న ట్రాఫిక్ మరియు పారిశుధ్య సమస్యలను పరిష్కారించుటకు, ఈ నిరుపేదల జీవనోపాధికి హనుమంతరాయ మార్కెట్ వద్దనున్న ఖాళీ స్థలములో ప్లాట్ ఫారం షాపులు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

62/1016- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌గా మారిన తరువాత మేయర్ బాధ్యతలు నిర్వహించిన వారి చిత్ర పటాలను నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరములో ఆవిష్కరించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

63/1017- ప్రజారోగ్యాన్ని కబళిస్తున్న పాలిథిన్ క్యారి బ్యాగులను నగరములో నిషేధం విధించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**64/1018**-బిల్డింగ్ లైసెన్సు ఫీజులు, తదితర ఫీజులను పెంచుతూ స్పెషల్ ఆఫీసరు పరిపాలనా కాలంలో చేసిన కౌన్సిల్ తీర్మానమును రద్దుపర్చవలసినదిగాను, పాత రేట్లనే వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**65/1019**-ఆస్తి పన్ను ఆరు నెలలకు **500/-** రూపాయల లోపు ఉన్న పేదలందరికీ భూగర్భ డ్రైనేజి కనెక్షన్లకు డిపాజిట్‌ను రూ.**1000/-**లు మాత్రమే వసూలు చేయుటకు ఎస్టిమేషన్, రోడ్డు కటింగ్ ఛార్జీలను రద్దు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**66/1020**-నగరపాలక సంస్థకు చెందిన పాఠశాలల్లో తగినంతగా క్లాసు రూములు, మధ్యాహ్న భోజన పథకానికి వంట గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం తదితర సౌకర్యాల కొరత ఉన్నందున **2006-2007** విద్యా సంవత్సరం ప్రారంభం ముందుగానే అన్ని సౌకర్యాలు కల్పించుటకు తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు జరుపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**67/1021**-నగరంలో రాజీవ్ గృహకల్ప, వాంబే, ఇ.డబ్ల్యు.యస్., తదితర పథకాలలో భాగంగా పేదలకు పక్కా-గృహాల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ప్రభుత్వం సబ్సిడీ, బాగాన్ని పెంచాలని గృహ నిర్మాణ వ్యయం అదనంగా యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత ప్రభుత్వ శాఖలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

**68/1022**-నగరములో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి ఐ.ఎల్.సి.ఎస్., స్కీము క్రింద వ్యక్తిగత మరుగుదొడ్లు మరియు తగిన స్థలంలేని ప్రాంతాలలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించుటకు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణానికి ఉన్న నిబంధనలను సడలించి అమలు జరుపుటకు రాబోయే 4 నెలల కాలములో నగరంలోని పేదలందరికీ మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**69/1023**- అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ప్రాంత ప్రజల సౌకర్యార్థం అనువైన స్థలంలో కర్మల్ షెడ్లు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**70/1024**- హెడ్ వాటర్ వర్క్స్, సమీపంలోను, నగరంలోని ఇతర ప్రాంతాలలోను నీటి కాలుష్యాన్ని నివారించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**71/1025**- అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతంలో అనువైన ప్రదేశంలో దోభి ఘాట్స్ నిర్మాణం చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>ది.29-03-2006 బుధవారము ఉదయము గం.10.30 ని॥ లకు జరుగు</u>
<u>సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము</u>

72/1026-విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగము నందు శానిటేషన్ పనులు నిర్వహించుటకుగాను ప్రస్తుతము 132 మంది సిల్టు వర్కర్లు పనిచేయుచున్నారు.

పెద్ద పెద్ద కాలువలయందు, డ్రైనులయందున్న మురుగు నీటి ప్రవాహమునకు ఆటంకముగా వున్నటువంటి చెత్త, తుటుకాడ, సిల్టు తదితర వ్యర్థ పదార్థములను తొలగించుటలో అనేక కష్ట నష్టములను భరించుచూ, చాలా కష్టతరమైన మరియు ప్రమాధభరితమైన పనులను సిల్టు వర్కర్లు నిర్వహించుచున్నందున సదరు పనులను నిర్వహించు సిల్టు వర్కరునకు ఒక రోజునకు ప్రస్తుతము ఇచ్చుచున్న వేతనము రూ.58.22 పైసల నుండి రూ.70.00 లకు, ది.1.4.2006 నుండి పెంపుదల చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ఉంచబడిన ఆఫీసు ప్రతిపాదన చదవడమైనది. (ఆర్.సి.యఫ్15-22733/2006)

73/1027- ది.6.3.2006 తేది గల శ్రీమతి యం.సుగుణ, సెకండరీ గ్రేడ్ టీచరుగా మన కార్పొరేషన్ వి.యం.ఆర్.ఆర్.యు.పి.స్కూల్ నందు పనిచేస్తున్నారు. తమ భర్త హైదరాబాద్‌లో ఉద్యోగం చెస్తున్నారనియు, తమ కుటుంబము కూడా అచ్చట ఉన్నందున తాము హైదరాబాద్ నగరపాలక సంస్థకు బదిలీను కోరుచున్నాననియు తెలుపుతూ తదుపరి చర్య తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

వారి యొక్క అర్జీను మానవతా దృక్పదంతో పరిశీలించి న్యాయం చేయవలసినదిగా కోరియున్నందున వారి అర్జీను బదిలీకు అభ్యంతరము లేదని ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-21649/2006)

74/1028- ది.18-2-2006న గల ప్రభుత్వము వారి లేఖ నెం.17375/K2/2005-2 మరియు ది.7-3-2006న గల నెం.11758/K2/2003/2002ల ద్వారా

1. గుడివాడ పురపాలక సంఘములో సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.పి.రమణ గారు తమ భర్త రైల్వేలో విజయవాడలో పనిచేస్తున్నారనియు తాము గుడివాడలో ఉన్నామనియు అందువలన తమను,
2. విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడులో జిల్లా పరిషత్ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.ఉషారాణి గారిని

విజయవాడ నగరపాలక సంస్థలో బదిలీ చేయవలసినదిగా కోరిన అర్జీల పై కౌన్సిలు వారి తీర్మానముతో పంపవలసినదిగా కోరియున్నారు. మన కార్పోరేషనులో ఖాళీగా పోస్టులు కలవు. అందువలన సదరు అర్జీలను అంగీకరిస్తూ తీర్మానము చేయవలసినదిగా కోరుచూ, వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-21372/2006)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విద్యా

ట్రాఫిక్

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

45వ డివిజన్ మధురానగర్‌లోని పి.వి.నరసరాజు రోడ్డుకు రెండు ప్రక్కల నివాసములు ఉన్నవి. పి.వి.నరసరాజు రోడ్డు నందు ట్రాఫిక్ విపరీతముగా పెరిగింది. పాయకాపురం, వాంబేకాలనీ, సింగ్‌నగర్, దేవినగర్ వాసులు ఆటోనగర్ వెళ్ళేవారు ఏలూరు రోడ్డు, గుణదల, రామవరప్పాడు పలు ప్రాంతాలకు వెళ్ళేవారు వాహనములు అతివేగంగా డ్రైవ్ చేయడం వలన పలు ఎక్సిడెంట్‌లు జరుగుతున్నవి. ది.21.5.2004 నరసరాజు రోడ్డులోని డోరు నెం.31-9-20/ఎ, సున్నపు శ్రీనివాసరావు అనే మూడు నెలల క్రితమే పెళ్లైన యువకుడు ఇంటి నుండి బయటకు రాగానే అతి వేగముతో వస్తున్న మోటారు సైకిల్ డాష్ ఇవ్వగా అక్కడికక్కడే ఆ యువకుడు చనిపోవటం జరిగింది. ది.3-11-2005న డోరు నెం. 21-9-25/3, పి.వి.నరసరాజు రోడ్డులోని నాళీ నాగేశ్వరరావుగారు ఇంట్లో నుండి బయటకు రావడంతోనే ఒక మోటారు సైకిల్ అతి వేగముతో వచ్చి ఢీకొనగా చెయ్యి విరిగి ఒళ్ళంతా గాయాలు అయ్యాయి. అలాగే మధురానగర్ మెయిన్ రోడ్డు పలు విద్యాలయాలు ఉండుట వలన విద్యార్ధులకు రోడ్డు దాటాలంటే ఇబ్బంది ఉంది. కావున పి.వి.నరసరాజు రోడ్డు మరియు మధురానగర్ మెయిన్ రోడ్డులో "స్పీడ్ బ్రేకర్లు" వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

45వ డివిజన్ మధురానగర్‌లోని నేతాజీ రోడ్డులోని డోరు నెం.21-3-94-G/1, (సుభాష్ చంద్ర విద్యాలయం ఎదురు) అడ్డ రోడ్డును ఫస్ట్ క్రాస్ రోడ్డుగాను తరువాత రీడింగ్ రూమ్ వరకు ఉన్న అడ్డ రోడ్డులను 2, 3, 4, 5 క్రాస్ రోడ్డులుగా పేర్లు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

వార్డు కమిటీ మీటింగ్‌నకు :

ట్రాపిక్

ఉమ్మడిశెట్టి బహదూర్

14వ డివిజన్‌లోని అతి పెద్ద 60 అడుగుల రోడ్డు అయిన స్మశానం రోడ్డు అని పిలువబడే పటమటలంక నుంచి రామలింగేశ్వర నగర్ వచ్చే వంతెనకు ఎదురుగా ఉన్నటువంటి రోడ్డుకు అక్కడి ప్రజల అభిప్రాయము ప్రకారము మరియు ఆ రోడ్డుకు దగ్గరలో కోర్కెలు తీర్చే స్వామిగా విరాజిల్లుచున్న శ్రీ అభఆంజనేయ స్వామి గుడి ఉంది. కనుక స్మశానం రోడ్డుకు శ్రీ అభఆంజనేయ స్వామి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.1019 తేది: 29-03-2006

అంశము

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

ఆస్తి పన్ను ఆరు నెలలకు 500/- రూపాయల లోపు ఉన్న పేదలందరికీ భూగర్భ డ్రైనేజి కనెక్షన్లకు డిపాజిట్‌ను రూ.1000/-లు మాత్రమే వసూలు చేయుటకు ఎస్టిమేషన్, రోడ్డు కటింగ్ ఛార్జీలను రద్దు చేయుటకు ప్రతిపాదించడమైనది.

తీర్మానము:-ఇంటి పన్ను ఆరు నెలలకు రూ.400/-ల లోపు ఉన్నటువంటి ఇళ్ళకు రూ.1,000/-లు డిపాజిట్‌గా నిర్ణయిస్తూ, రోడ్డు కటింగ్ ఛార్జీలను యధావిధిగా వసూలు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

(సం.) చెరుకూరి కృష్ణ కుమార్,
డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.51 తేది: 04-04-2008.

అంశము :

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

రాష్ట్ర ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన పక్కా గృహాలకు ఉచితంగా ఎటువంటి డోనేషన్, రోడ్డు కటింగ్ ఛార్జీలు తదితర ఫీజులు లేకుండా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వాలని, అదే విధంగా పేదల ఐ.యల్.సి.యస్. పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసినవారికి ఉచితంగా డ్రైనేజి కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

తీర్మానము :-

ది.29-03-2006నాటి కౌన్సిల్ తీర్మానము నెం.65/1019 ప్రకారము ఇంటి పన్ను 6 నెలలకు రూ.400/-లలోపు వున్నటువంటి ఇళ్ళకు రూ.1,000/-లు డిపాజిట్ నిర్ణయిస్తూ, రోడ్డు కటింగ్ ఛార్జీలను యధాతదంగా వసూలు చేయవలసినదిగాను, ఐ.ఎల్.సి.ఎస్., పథకము ద్వారా తీసుకొన్న లబ్దిదారులకు ఏ విధమైన రుసుము వసూలు చేయకుండా, కనెక్షన్ ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలిక సంస్థ.

//నకలు//

ది.29-03-2006 బుధవారము ఉదయము గం.10.30ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

**1/955** – ధృవపరచడమైనది.

**2/956** – ప్రశ్నలు – జవాబులు

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.



డిప్యూటీ మేయరు శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్ గారు సభకు అధ్యక్షత వహించిరి.

**3/957** – పునః పరిశీలించవలసినదిగా ఆఫీసు వారిని కోరుతూ తీర్మానించడమైనది.

**4/958** – డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై. కార్మికులకు గతంలో మాదిరిగానే రక్షణ పరికరములు ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

**5/959** – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**6/960** – రానున్న వేసవి కాలంను దృష్టియందుంచుకొని నగరములోని వివిధ కూడళ్ళలో మంచినీటి సౌకర్యము వాటర్ కూలర్స్ ద్వారా కాని, పంపుల ద్వారా గాని (ట్యాపుల) చలివేంద్రముల ద్వారా కాని ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ, ఇట్టి మంచినీటి సరఫరాను ఉత్సాహవంతులైన దాతలు, వివిధ రకాలైన సంస్థల ద్వారా సహకారము తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**7/961** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**8/962** – ఆసియా ఆర్చరీ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నగరవాసి శ్రీ చెరుకూరి లెనిన్‌కు హర్షం ప్రకటించుచూ రాబోయే కాలంలో మరెన్నో గెలవాలని కోరుతూ, ప్రోత్సహించుటకు రూ.1,00,000/-లు ఆర్థిక సహాయం ఇచ్చుటకు తీర్మానించడమైనది.

**9/963** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**10/964** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**11/965** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**12/966** – జీవిత సభ్యత్వ విధానమును కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

**13/967** – ఈ అంశముపై తీర్మానము అవసరము లేదని తీర్మానించడమైనది.

**14/968** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**15/969** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**16/970** – సదరు ప్రాంతములో ప్రసూతి కేంద్రము అందుబాటులో ఉండుట వలన ప్రతిపాదన తిరస్కరించడమైనది.

17/971– ప్రతిపాదన ఆమోదించడమైనది.

18/972– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

19/973 – 2వ వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.

20/974 – ప్రతిపాదన ఆమోదించడమైనది.



21/975 –రానున్న వేసవి కాలంను దృష్టియందుంచుకొని నగరములోని వివిధ కూడళ్ళలో మంచినీటి సౌకర్యము వాటర్ కూలర్స్ ద్వారా కాని, పంపుల ద్వారా గాని (ట్యాపుల) చలివేంద్రముల ద్వారా కాని ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ, ఇట్టి మంచినీటి సరఫరాను ఉత్సాహవంతులైన దాతలు, వివిధ రకాలైన సంస్థల ద్వారా సహకారము తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

22/976– కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

23/977– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.
24/978– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.
25/979– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.
26/980– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.

27/981– ఆమోదించుచూ, ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

28/982– ప్రతిపాదన ఆమోదించడమైనది.
29/983– ప్రతిపాదన ఆమోదించడమైనది.
30/984– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.
31/985– వార్డు కమిటీకి రిఫర్ చేయడమైనది.

32/986– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

33/987– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

34/988– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

35/989– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

36/990– ప్రతిపాదన ఆమోదించడమైనది.

37/991– తిరస్కరించడమైనది.

38/992– ప్రతిపాదన ఆమోదించడమైనది.
39/993– ప్రతిపాదన ఆమోదించడమైనది.

40/994– నిబంధనలకు అనుగుణంగా కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ

తీర్మానించడమైనది.

41/995– వార్డ్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

42/996– ప్రతిపాదన ఆమోదించడమైనది.
43/997– ప్రతిపాదన ఆమోదించడమైనది.
44/998– ప్రతిపాదన ఆమోదించడమైనది.
45/999– ప్రతిపాదన ఆమోదించడమైనది.

:: 4 ::

46/1000– గౌరవ సభ్యులు తమ తమ ప్రాంతములలో అభ్యంతరకరమైన ప్రదేశాలలో బార్ మరియు రెస్టారెంట్ ఉన్న యెడల వ్రాత పూర్వకముగా కమీషనర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా తీర్మానించడమైనది.

47/1001– వార్డ్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

48/1002– ప్రతిపాదన ఆమోదించడమైనది.

49/1003– ప్రతిపాదన ఆమోదించుచూ, సదరు విగ్రహ కమిటీ వారితో సంప్రదింపులు జరిపి అందుకు అనుగుణముగా విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని కోరుచూ తీర్మానించడమైనది.

50/1004– ప్రతిపాదన ఆమోదించడమైనది.

51/1005– వార్డ్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

52/1006– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

53/1007– ప్రతిపాదన ఆమోదించడమైనది.

54/1008– ప్రతిపాదన ఆమోదించుచూ, నగరపాలక సంస్థ మొత్తం స్కూల్సు యందు మంచినీటి సౌకర్యము కల్పించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

55/1009– ప్రతిపాదన ఆమోదించడమైనది.

56/1010– ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై అంశము నందు సి.పి.యం. పార్టీ సభ్యులు తమ నిరసనను తెలియజేయుచూ సభ నుండి వాకౌట్ చేసినారు.

57/1011– ప్రతిపాదన ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

58/1012– గత 5 సం.ముల నుండి ఏ విధముగా పన్నులు వసూలు చేయుచున్నారో, అదే విధముగా ప్రస్తుతము వసూలు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

59/1013– ప్రతిపాదన ఆమోదించడమైనది.

60/1014– ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

61/1015– ప్రతిపాదన ఆమోదించడమైనది.

62/1016– మేయరు గారి ఛాంబరు నందు మాత్రమే ఆవిష్కరించవలసినదిగా తీర్మానించడమైనది.

63/1017– ప్రతిపాదన ఆమోదించడమైనది.

64/1018– ప్రతిపాదన ఆమోదించడమైనది.



65/1019– ఇంటి పన్ను ఆరు నెలలకు రూ.400/–ల లోపు ఉన్నటువంటి ఇళ్ళకు రూ.1,000/–లు డిపాజిట్‌గా నిర్ణయిస్తూ, రోడ్డు కటింగ్ ఛార్జీలను యధావిధిగా వసూలు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

66/1020– విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.

67/1021– ప్రస్తుతం గృహ నిర్మాణమునకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చుట వలన ఈ అంశముపై తీర్మానము అవసరములేదని తీర్మానించడమైనది.

68/1022– ప్రతిపాదన ఆమోదించడమైనది.
69/1023– ప్రతిపాదన ఆమోదించడమైనది.
70/1024– ప్రతిపాదన ఆమోదించడమైనది.

71/1025– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

72/1026– ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

73/1027– వాయిదా వేయడమైనది.
74/1028– వాయిదా వేయడమైనది.

డిప్యూటీ మేయరు గారి ప్రకటనతో సమావేశము ముగిసినది.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) చెరుకూరి కృష్ణ కుమార్,
డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.